నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 13 ఫిబ్రవరి 2024 : పేజీలు 10

## నేటి జమా అతె ఇస్లామీ హింద్ బహిరంగ సభలో ప్రజలంతా భాగస్వాములు కావాలి




ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నేడు జమా అతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పట్టణ ప్రజలందరు భాగస్వాములు కావాలని జమా అత్ పట్టణ అధ్యక్షులు షఫివుల్లాహ్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో వారు ఈసభకు సంబంధించిన ప్రచార పత్రాలను విడుదలచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమా అతె ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 18 వరకు నిర్వహిస్తున్న

మిగతా 2లో

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్: జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన ప్రజల సమస్యలు మరలా రీఓపెన్ కాకుండా నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్‌తో పాటు జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతగా అర్జీలను పరిష్కరించడం అత్యంత కీలకం. రీఓపెన్ కాకుండా అర్జీలకు పరిష్కారం చూపించాలి. పెండింగ్ ఉన్న అర్జీలను అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం మరియు అధికారులపై ప్రజలలో నమ్మకం పెరగాలంటే జగనన్నకు చెపుదాం అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో వేగవంతంగా పరిష్కరించాలి. డివిజన్

మిగతా 2లో

## తెలుగుదేశంతోనే బీసీల అభివృద్ధి : పుత్తా నరసింహారెడ్డి



4 వ

## జొన్నలను మద్దతుధరతో ప్రభుత్వం కొనుగోలు



3 వ

## జగనన్న పరిపాలనలోనే సంక్షేమ పథకాలు



3 వ

## టివిఎస్ మోటార్ సైకిళ్లుదొంగ అరెస్ట్

### - 21మోటార్ సైకిళ్ళు రికవరీ - ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: టివిఎస్ మోటార్ సైకిళ్ల దొంగను అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 21మోటార్ సైకిళ్ళు రికవరీ చేసినట్లు కడప ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. సోమవారం స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలోని సింగం ఫంక్షన్ హాల్ కు సమీపంలో ఉన్న మోటర్ సైకిల్ దొంగ బత్తల అంకయ్యును అరెస్టు చేసి అతని ఆధీనంలో ఉన్న 21 మోటార్ సైకిళ్ళను స్వాధీన పరుచుకున్నామన్నారు.

మిగతా 2లో

### యాత్ర -2 దర్శకుడికి భూమి కేటాయింపుపై

## భగ్గుమన్న విపక్ష పార్టీలు

### - సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున నిరసన

మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం సమీపంలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు యాత్ర-2 డైరెక్టరుకి రెండు ఎకరాల భూమి కేటాయించటం తగదని అఖిలపక్షం నాయకులు మండిపడ్డారు. ఈ నేపథ్యంలో సోమవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట వివిధ పార్టీల నాయకులు కలిసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జి దొమ్మలపాటి

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
మంగళవారం
13 ఫిబ్రవరి 2024

# వైసీపీలో భగ్గుమన్న వర్గ విభేదాలు..



**వీరపునాయునిపల్లె మేజర్ న్యూస్:** వీరపునాయుని పల్లె మండలం తలపనూరు గ్రామంలో అధికార వైసీపీలో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. గ్రామంలోని సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కార్యక్రమంలో ఒక వర్గానికి ఆహ్వానం అందకపోవడంతో తీవ్ర అసంతృప్తిలో ఆ నేతలు నెలకొంది. సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రాల ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ మరచిన అధికారులు, స్థానిక సర్పంచ్ గంగిరెడ్డి శివమారుతిరెడ్డికి ప్రారంభోత్సవానికి ఆహ్వానం పంపని అధికారులు, ప్రారంభోత్సవానికి పిలవకపోవడంతో అసమ్మతిలో సర్పంచ్ వర్గం, తమకు వ్యతిరేకంగా గెలిచిన(వైసిపి అభ్యర్థి) తమను పిలవడం మరిచారా లేక ఉద్దేశపూర్వకంగా పిలవలేదా అర్థం కావడం లేదని అసమ్మతిలో తలపనూరు సర్పంచ్ వర్గం ఆలోచనలు రేకెత్యాయి.

# ఆది దంపతులను పూజించిన ఎమ్మెల్యే రాచమల్లు దంపతులు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ఆది దంపతులైన శివ పార్వతుల సేవలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి దంపతులు సోమవారం పాల్గొన్నారు. వారి పెళ్లిరోజు సందర్భంగా పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయంలో రామలింగేశ్వర స్వామిని, శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారిని, దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వారిని సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే**

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆయన చేత కేక్ కట్ చేయించిన వైఎస్ఆర్సిపి పార్టీ ముఖ్య నేతలు ఆయనకు ఆయన సతీమణికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి, ఆర్సీపిఈ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, నాయకులు కల్లూరు నాగేంద్ర రెడ్డి, భీమునిపల్లె నాగరాజు, కసిరెడ్డి మహేశ్వర రెడ్డి, స్నూకర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరికాభివృద్ధి చెందేందుకే వైయస్సార్ చేయూత



**పులివెందుల మేజర్ న్యూస్:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందిందుకు వైయస్సార్ ఆసరా చేయూత ఎంతో దోహదపడుతుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అంకాలమ్మ పేట సచివాలయంలో చేయూత ఫ్రీ లాంచింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. వాటిలో భాగంగా సోమవారం స్థానిక 23వ వార్డులోని అంగాలమ్మపేట సచివాలయ పరిధిలో చేయూత కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండలరావు, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి, జేఏసీ కన్వీనర్ చంద్రమౌళి దశత రామిరెడ్డి ఖాదర్ భాష సంపత్ రమేషు కేశవ మరి మెప్మా సిబ్బంద డాక్రా మహిళల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అందించినటువంటి చేయూత ద్వారా ప్రతి ఒక్కరు లబ్ధి పొంది వారి వారి కుటుంబాలు మెరుగుపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, డ్వాక్రా రుణాలు ఉంది సకాలంలో వాయిదాలు చెల్లించి సంఘ అభివృద్ధిని మెరుగుపరుచుకోవాలని సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వైద్యఖర్చులన్నీ భరిస్తున్నది వైసీపీ ప్రభుత్వం : ఎమ్మెల్సీ రమేష్ యాదవ్




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** ప్రజల వైద్య ఖర్చులన్నీ భరిస్తున్నది వైసీపీ ప్రభుత్వం మాత్రమే అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. సోమవారం పట్టణంలోని శ్రీరాములపేటలో వున్న ఎమ్మెల్సీ ఆర్ రమేష్ యాదవ్ కార్యాలయంలో సోమవారం వైయస్సార్ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన నలుగురికి వైద్యానికి అయిన ఖర్చులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 3 లక్షల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# టివిఎస్ మోటార్ సైకిళ్లుదొంగ అరెస్ట్

**(మొదటి పేజీ తరువాయి)** జిల్లాలోని మండల కేంద్రమైన దువ్వూరు షావు కార్ల వీధి, అశోక్‌నగర్‌కు చెందిన బత్తల అంకయ్య ప్రొద్దుటూరు ఆ చుట్టుపక్కల మోటార్ సైకిళ్లు దొంగతనం చేసినట్టు వచ్చిన పక్కా సమాచారం మేరకు అతనిని అదుపులోకి తీసుకుని విచారించగా అన్ని విషయాలు బయటపడ్డాయని ఆయన వివరించారు. చాపాడు మండలం చిన్నవరదాయపల్లె గ్రామానికి చెందిన గొర్ల ఈశ్వరయ్య గత నెల 26వ తేదీన మధ్యాహ్నం సమయంలో ప్రొద్దుటూరు పాత బస్టాండ్ ముందర పార్క్ చేసి తన పని ముగించుకుని తిరిగి వచ్చి చూడగా అక్కడ తన మోటార్ సైకిల్ లేదని గమనించి త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అతను ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేయడం జరిగిందన్నారు.

ఈ కేసు విచారణలో ముద్దాయి గురించి రాబడిన నమ్మకమైన సమాచారంపైన జిల్లా ఎస్పీ, ప్రొద్దుటూరు డిఎస్పీ ఉత్తర్వుల మేరకు ముద్దాయిని ప్రొద్దుటూరు టౌన్ పొట్టిపాడు రోడ్‌లోని సిగం ఫంక్షన్ హాల్‌కు దగ్గరలో అరెస్ట్ చేసి అతని వద్ద టీవీఎస్ హెచ్ఎల్ఎపి 39-బిఎల్-2069అను మోటార్ సైకిల్‌ని స్వాధీన పరుచుకోవడమైందన్నారు. ముద్దాయి అరెస్ట్ సమయంలో పై మోటార్ సైకిలే కాకుండా మరో 20 మోటార్ సైకిళ్ళను దొంగతనం చేసినట్లు వాటిని ప్రొద్దుటూరు టౌన్ అవుట్ కట్స్‌లో పాడుబడిన ఒక ఇంటిలో దాచి ఉంచినానని ఒప్పుకున్నందున, సదరు ముద్దాయి దొంగిలించి దాచిఉంచిన మోటార్ సైకిళ్ళను కూడా ప్రొద్దుటూరు టౌన్ అవుట్ కట్స్‌లో పాడుబడిన ఒక ఇంటిలో నుండి ఈ కేసులో తదుపరి చర్యల నిమిత్తం స్వాధీన పరుచుకోవడమైందని ఆయన వివరించారు. వాటి మొత్తం విలువసుమారు 15,00,000 లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కేసులో ముఖ్య పాత్ర పోషించిన సిబ్బంది ఇన్స్పెక్టర్ కె.వెంకట రమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పిసిలు తిరుమలయ్య, దస్తగిరి, లక్ష్మి కాంత్ రెడ్డి, ధనంజేయ ఇతర సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# భగ్గుమన్న విపక్ష పార్టీలు

**(మొదటి పేజీ తరువాయి)** రమేష్,జనసేన పార్టీ నాయకులు రాందాస్ చౌదరి,టిడిపి రాష్ట్ర కార్యానిర్వహణ కార్యదర్శి ఫర్వీన్ తాజ్,బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్,రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్,యశస్వి రాజ్,జంగాల శివరాం రాయల్,సీపీఐ నాయకులు కృష్ణప్ప,మురళి,గుత్తికొండ త్యాగరాజు, యర్రబల్లి వెంకట రమణ రెడ్డి,ప్రభాకర్,డాన్స్ రెడ్డెప్ప,సోమశేఖర్, రఘు,జై భీమ్ భారత్ పార్టీ నాయకులు కొన భాస్కర్,బహుజన యువసేన నాయకులు శ్రీచందు,సిపిఐ కార్యదర్శి మనోహర్ రెడ్డితో పాటు పలువురు హాజరయ్యారు.ఈ సందర్బంగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి తనకి కావాల్సిన వారికి తనను పొగిడి మెప్పించిన వారికి ప్రభుత్వ భూములను కరపత్రాలు పంచినట్టు పంచేస్తున్నారని విమర్శించారు. హార్సిలీహిల్స్ పై ప్రైవేట్ వ్యక్తులకు భూములు ఇవ్వడం తగదని అలా ఇవ్వటానికి వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం గంగారపు రాందాస్ చౌదరితో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ యాత్ర -2 డైరెక్టరుకి ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ పై రెండు ఎకరాల భూమిని కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ విపక్షాలు,ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగిందన్నారు.డైరెక్టరుపై అంత ప్రేమ ఉంటే ఇడుపులపాయలో భూమి కేటాయించాలని, అంతేకానీ హార్సిలీహిల్స్ లో కాదని హితవు పలికారు.సినిమా డైరెక్టర్ పేరుతో హార్సిలీహిల్స్ భూములపై పాలక వర్గమే కన్నేసిందా అని నిలదీశారు.జగన్మోహన్ రెడ్డి జీవిత చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం నిర్మించిన యాత్రా -2 సినిమా దర్శకుడికి ఆంధ్రా ఊటీగా పిలవబడే హార్సిలీహిల్స్ లో రెండు ఎకరాల భూమిని కేటాయించడం దుర్మార్గమన్నారు.ఆయన ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడ లేక ఏమి గొప్పతనం చూసి అతనికి ఎపి టూరిజం భూములను కేటాయిస్తున్నారని ప్రశ్నించారు.డైరెక్టరుకు రెండు ఎకరాల భూమిని ఇవ్వాలనుకొన్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అనంతరం ప్రజా సంఘాలతో కలసి ఆర్డీఓకు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి)** స్థాయిలో, మండలాలలో కూడా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని పటిష్టంగా ప్రాధాన్యతతో నిర్వహించాలని డివిజన్ మరియు మండల అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపకుండా పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రజల నుండి వారు అర్జీలను స్వీకరించారు. స్పందన ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని. రామాపురం మండలం సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మీదేవి గ్రామం లోని 702/2 సర్వే నంబర్లు తమకు పొలం ఉందని కానీ ఆన్లైన్లో సర్వే నెంబరు 707/2 గా పొరపాటుగా నమోదు అయిందని దానిని సరి చేయాలని జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. పీలేరు మండలం వేపులబైలు గ్రామం కె. శకుంతలమ్మ జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకంలో భాగంగా తనకు మంజూరైన ఇంటికి 2022 ఫిబ్రవరి మరియు జూలై మాసాలలో రూ.10వేలు చెల్లించాను. కానీ రుణ విముక్తికి ఇప్పటివరకు నాకు ఓటీపీ జనరేట్ కాలేదు. విచారణ చేసి నా సమస్యను పరిష్కరించడంతోపాటు ఇంటి పట్టా ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. వీరబల్లి మండలం వంగిమళ్ళ గ్రామం కస్పాలో పి.బాబాజాన్. గ్రామంలో తమకు 48 సెంట్లు భూమి ఉంది. గతంలో నుండి ఈ భూమికి నడకదారి ఉన్నది. కానీ కొంతమంది దానిని మూసివేసి మా భూమిలోనుండి పోవుచున్నారు. విచారణచేసి నడకదారి ఏర్పాటు చేయవలసిందిగా విన్నవిస్తూ జిల్లా కలెక్టరుకు అర్జీ సమర్పించారు. ఈ స్పదన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలంతా భాగస్వాములు కావాలి

**(మొదటి పేజీ తరువాయి)** మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం - ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే ఉద్యమంలో భాగంగా జమాఅతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పెన్నానగర్‌లోని భారత్ ఫంక్షన్ హాల్‌లో ఒక గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమా అతె ఇస్లామి హింద్ జాతీయ ఉపాధ్యక్షులు జనాబ్ మౌలాన వలియుల్లాహ్ సయ్యది, ఫలాహి, జమాఅతె ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఅధ్యక్షులు జనాబ్ మహమ్మద్ రఫీఖ్ హాజరు కానున్నారని వివరించారు. కావున ప్రొద్దుటూరు పురప్రజలు కుల,మతాలకు అతీతంగా ఈ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. స్త్రీలకు కొరకు ప్రత్యేక ఏర్పాట్లుచేశామన్నారు. ఈకార్యక్రమంలో జమా అతె ఇస్లామీ హింద్ ప్రొద్దుటూరు మీడియా కార్యదర్శి షరీఫ్, సభ్యులు మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 41 అక్రమ మద్యం బాటిల్స్ పట్టివేత

**వల్లూరు మేజర్ న్యూస్:**మండల పరిధిలోని గణేష్ పురం బస్టాండ్ సమీపాన అక్రమ మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ, పోలీసులు ఇచ్చిన వివరాల మేరకు వల్లూరు మండలంలో సోమవారం అక్రమ మద్యం తరలిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి ఒక వ్యక్తిని పట్టుకొని అతని వద్ద 41 అక్రమ మద్యం బాటిలను స్వాధీన పరుచుకున్న ఎస్సై, మండల పరిధిలో అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# జగనన్న పరిపాలనలోనే సంక్షేమ పథకాలు

## -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని సంజాముల మోటు వద్ద అశేష జనవాహిని మధ్య నుంచి



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి గడప గడపకు తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అమ్మ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రతి ఒక్కరిని అడుగుతూ ముందుకు వెళ్లారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత ఉంటే చాలు జగనన్న కులం, మతం, పార్టీ అంటూ భేదం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు. మళ్ళీ జగన్ రావాలి అందుకు ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్పర్సన్ వేల్పుల శివమ్మ పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరెడ్డి ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు పాలూరు నరసింహులు , వైస్ ఛైర్మన్ మంగదొడ్డి సింగరయ్య,మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ పొచ్చిరెడ్డి రమణా రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు పెద్ద కుళాయిప్ప పలువురు కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# గిరిజనుల భూ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతి

**యర్రగుంట మేజర్ న్యూస్:** జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డిని ఎన్ టి ఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు గంగాధర్,ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, కొండాపురం పట్టణంలోని దాదాపు 75 ఎస్టి కుటుంబాలకు చెందిన భూమి సర్వే జరిగి ఎమ్మార్వో నుంచి ఆర్డీవో ద్వారా కలెక్టర్ ఆఫీసుకుచేరి మిగిలిపోయి ఉన్నాభూములను గురించి వివరించారు. తొందరగా ఆభూమిని గిరిజన కుటుంబాలకు పంచే విధంగా చొరువ తీసుకోవాలని కోరగా, అందుకు ఆయన స్పందించి



గిరిజన కుటుంబాలకు తప్పకుండ న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అందుకు నియోజకవర్గంలోని 6 మండలాలకు చెందిన గిరిజన కుటుంబాలు పూర్తిగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి మద్దతు చేస్తామని గంగాధర్ తెలియజేశారు. ఈ మద్దతు తెలిపిన కార్యక్రమంలో యన్ టి యఫ్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి, జిల్లా మహిళా కార్యదర్శి సునీలాకుమారి, సలహాదారులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ కళాశాలలో ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలో గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు సోమవారం గల పార్క్ సెల్ వారు ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను (ఎన్‌బిఏ ఆసిక్రెడిటేషన్)పై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి




ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ మల్లిగా,ప్రొఫెసర్ అండ్ హెడ్,డిపార్ట్‌మెంట్ అఫ్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా,(ఎన్ఐటిటిటిఆర్) చెన్నై హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్లలో నిరంతర నాణ్యత మెరుగుదలకు ఎన్ బిఏ (ఎన్ బీఏ) అక్రిడిటేషన్ కీలకమని,ఈ వృత్తిపరమైన అభివృద్ధి ప్రోగ్రాం (పీడీపీ) దాని పూర్తి ప్రక్రియ మరియు మూల్యాంకనంతో పాటుగా ఎన్‌బీఏ అక్రిడిటేషన్ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకునే అవసరాన్ని తీర్చడానికి రూపొందించబడిందన్నారు. ఇంజనీరింగ్ రంగంలో విద్య యొక్క మొత్తం నాణ్యతను పెంపొందించడంలో,సంస్థలు స్థాపించబడిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని,ఇంజినీరింగ్ విద్యలో అత్యుత్తమ సంస్కృతిని పెంపొందించడం ద్వారా ఎన్‌బిఏ అక్రిడిటేషన్ ప్రక్రియ గురించి సమగ్ర పరిజ్ఞానంతో పాల్గొనేవారిని సన్నద్ధం చేయడం ప్రోగ్రామ్ ముఖ్య లక్ష్యమన్నారు. ఈ ఐదు రోజులపాటు అధ్యాపకులకు శిక్షణనుఅందిస్తామని సకాలంలో వీటిని ఉపయోగించుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో పార్క్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రదీప్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ తదితరులు పాల్గొన్నారు.

# అవాస్తవాలు దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -అర్బన్ సిఐ శంకర్ రెడ్డికి వినతి

**పులివెందుల మేజర్ న్యూస్:** వాస్తవాలను వక్రీకరించి అంబేడ్కర్ విగ్రహం పై అవాస్తవాలు దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పులివెందుల అర్బన్ సి ఐ శంకర్ రెడ్డి కి వినతి పత్రం ఇచ్చిన వైఎస్సార్సీపీ నాయకులు..పులివెందుల సుందరీకరణ లో భాగంగా అంబేడ్కర్ విగ్రహ నిర్మాణం విషయం లో టీడీపీ వారు మరియు కొన్ని యూట్యూబ్ ఛానల్ వారు చేసిన ప్రచారాన్ని ఖండిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలి అని పోలీస్ వారికి వినతిపత్రం



ఇవ్వడం జరిగింది, కార్యక్రమం లో మునిసిపల్ ఛైర్మన్ వరప్రసాద్ , జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, దేరంగుల చంద్రమౌళి,కో ఆప్షన్ చంద్రమౌళి నాయకులు డానియల్,కృష్ణ మూర్తి,ప్రశాంత్, సంపత్, నాగరాజు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసికోల్లాసం : ఎస్ఐ హృషికేశవరెడ్డి

**కమలాపురం మేజర్ న్యూస్:** యువకులకు క్రీడలు ఎంతో అవసరం, క్రీడల వల్ల మానసికొల్లాసం కలుగుతుందని కమలాపురం ఎస్ఐ హృషికేశవరెడ్డి అన్నారు, యువతకు క్రీడలు అవసరమని కమలాపురం లోని సివిఎస్ఐ గ్రౌండ్ లో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటుచేసిన కమలాపురానికి చెందిన సి సునీల్, ముఖ్య అతిథులుగా కమలాపురం ఎస్సై హృషికేశవరెడ్డి, కమలాపురం నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ మారుజోల్ల శ్రీనివాసులు రెడ్డి, వీరపనాయనపల్లి మాజీ ఎంపీపీ సురేష్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు, సోమవారం నాడు మొదటగా గ్రౌండ్ లో దిగిన ఇరుజట్లతో మాట్లాడినా అనంతరం బ్యాటింగ్ ఆడి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు ఆటలు కూడా అవసరమని తెలిపారు, యువత కోసం క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటుచేసి మొదటి బహుమతిగా రూ 50వేలు, రెండవ బహుమతిగా రూ 30 వేలు ప్రైజ్ మనీని ప్రకటించడం అభినందనీయమని అన్నారు, గెలుపు ఓటములు



సహజమేనని క్రీడలు మనిషికి ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ సి సునీల్, సి దినకర్, ఎం సుధాకర్ బాబు, జి సురేంద్రబాబు, ఎంపైర్స్, జిల్లా నలుమూలల నుంచి క్రికెట్ ఆడటానికి వచ్చిన యువత తదితరులు పాల్గొన్నారు.

# *హార్సిలీహిల్స్ లో యాత్ర -2 దర్శకుడికి స్థలం కేటాయించడం తగునా..?*

## - మదనపల్లె నియోజకవర్గం నాయకులు రెడ్డి సాహెబ్ విమర్శ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఆంధ్ర ఊటీగా గుర్తింపు పొందిన హార్సిలీ హిల్స్ లో యాత్ర -2 దర్శకుడికి స్థలం కేటాయించడంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో మదనపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లి నియోజకవర్గంలో ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు రాజకీయ స్వప్రయోజనాల కోసం యాత్ర -2 దర్శకుడికి 2 ఎకరాల స్థలం కేటాయిస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. పేదవాడి ఊటీగా వేసవి విడిది కేంద్రంగా పేరుగాంచిన హార్సిలీహిల్స్ లో భూములు ఎవరికి కేటాయించకూడదనే ఆదేశాలు ఉల్లంఘిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భూమిని కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే అ జిఓను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేసి పర్యాటకులకు



మెరుగైన సౌకర్యాలు కల్పించి పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలన్నారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా,సురేంద్ర రెడ్డి,మహమ్మద్ రఫీ,ముబారక్ ఖాన్,చల్లా నాని,ఇ.రవీంద్ర,మహబూబ్ పీర్,ఈశ్వరమ్మ,దివ్య,సమీర్, సమివుల్లా,పాలేటి,భాను ప్రకాష్ రెడ్డి,అమీర్ జాన్,బయ్యా రెడ్డి,నాగరాజ,భావజాన్,అర్షద్ అలీ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నలను మద్దతుధరతో ప్రభుత్వం కొనుగోలు

## - ఇప్పటివరకు 1000 కింటాలు కొనుగోలు

## - వ్యవసాయ అధికారి అమర్నాథరెడ్డి - సివిల్ సప్లై డిఎం అర్జునరావు

**దువ్వూరు, మేజర్ న్యూస్:** దువ్వూరు మండలంలోని జొన్న సాగు చేసిన రైతులకు ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నట్లు సివిల్‌సప్లై డిఎం అర్జున్ రావు, మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. సోమవారం దువ్వూరులోని జొన్న



సాగుచేసిన రైతుల జొన్నలను సోమవారం వరకు,ఇప్పటి వరకు1000 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు ఈ సందర్భంగా సివిల్ సప్లై డిఎం అర్జున్ రావు, వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి లు మాట్లాడుతూ తెల్లజొన్నలను ప్రభుత్వము మద్దతు ధరతో క్వింటా 3180 రూపాయలతో కొనుగోలు చేస్తుందనివారు తెలిపారు. రైతుల వద్ద ఉన్న జొన్నలను అన్నింటిని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వారు తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అధికారి సాయి సాహితీ రైతు భరోసా కేంద్రం వ్యవసాయ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన ప్రముఖ సంఘ సేవకుడు సయ్యద్ అహ్మద్

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** ఈ సందర్భంగా సయ్యద్ అహ్మద్ మాట్లాడుతూ తను 50 సార్లు రక్తదానం చేసినందుకుగాను ప్రత్యేకంగా పిలిచి కలవడం జరిగిందని తెలియజేశారు. మరియు సుమారు 14ఏండ్ల క్రితం చిరంజీవి రక్తదానాల గురించి తన సినిమా పాటల క్యాసెట్లలో చెప్పడంవిని తన తండ్రి టీచర్ అబూబకర్ ప్రోత్సాహంతో ఈ రక్తదాన ఉద్యమం మొదలుపెట్టి నేటికీ 50 సార్లు రక్తదానం పూర్తి చేయడం జరిగిందని,



250కి పైగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశానని, 50వేల మంది కిపైగా అర్హులకు ప్రత్యక్షంగాను పరోక్షంగాను రక్తం తను తెలియజేశాడు. తను చిరంజీవి గారికి కలవడానికి సహకరించిన నరసింహ సాంబారుకి, అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణంస్వామి నాయుడుకి తన ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

# వైకాపా పాలనలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం

## - టీడీపీ నేత డ్యాన్స్ రెడ్డెప్ప ఆరోపణ

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జగన్ పాలనలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైనట్లు టీడీపీ నేత డ్యాన్స్ రెడ్డెప్ప ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ యాత్ర-2 సినిమా దర్శకుడికి హార్సిలీహిల్స్ లో రెండెకరాల స్థలం కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడం,స్వప్రయోజనాల కోసం వాడుకోవడం సీఎం జగన్‌కే సాధ్యమైందని వాపోయారు. ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ నందు రూ.కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. అలాంటి చోట సినిమా దర్శకుడికి భూమిని కేటాయించడం సరికాదన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కానీ భూములను అన్యాక్రాంతం చేస్తూ ఇష్టమొచ్చిన వారికి దారాదత్తం చేయడం సీఎం జగన్ కు అలవాటైపోయిందన్నారు. ఈ నేపథ్యంలో సినిమా దర్శకుడికి ప్రభుత్వ భూమిని కేటాయించడాన్ని అన్నివర్గాల ప్రజలు వ్యతిరేకిస్తున్నట్లు వివరించారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. లేకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రమణారెడ్డి,ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠ నాథుడు ముత్యపు పందిరిపై ఊరేగింపు



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లిలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు శ్రీదేవి, భూదేవి సమేతమై సోమవారం ముత్యపు పదిరిపై మాడవీధుల్లో ఊరేగాడు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పుష్పాలంకరణ తో పాటు ఆగమశాస్త్రం అనుసరించి టీటీడీ వేద పండితులు కృష్ణ ప్రసాద్ భట్టార్, ఆలయ అర్చకులు రమేష్ బాబులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూప దీప నైవేద్యాలు సమర్పించి మంత్రోచ్చారణలతో మంగళ వాయిద్యాలు, బాజా భజంత్రీలు, గోవింద నామస్మరణల మధ్య వైభవంగా నిర్వహించారు. పూజల అనంతరం స్వామివారి ముత్యపు పల్లకిలో వందలాదిమంది గోవింద భక్తుల నామస్మరణ మధ్య మాడవీధుల్లో ఘనంగా ఊరేగించారు. సాయంత్రం స్వామివారిని సింహ వాహనంపై కోసువారిపల్లి పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు పెద్ద ఎత్తున స్వామివారికి పూజలు నిర్వహించి కర్పూర హారతులు సమర్పించారు. ఆలయంలో స్వామి వారి సేవలు, భక్తుల సౌకర్యాలు టీటీడీ ఎఈవో గోపీనాథ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ దుష్యంత్ కుమార్ లు పర్యవేక్షించారు.

# సోమనాథేశ్వర వజ్రలింగ దర్శనము



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని పాత ములకలచెరువు, దేవలచెరువు పంచాయతీలలో సోమవారం సోమనాథేశ్వర వజ్రలింగ దర్శనము "దివ్య స్వర్ణిమ రథము" రథయాత్ర గ్రామాలలో మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారిస్ సభ్యులు మాట్లాడుతూ నేడు సమాజంలో అన్ని రంగాలలో భ్రష్టాచారము పెరిగి రోజురోజుకి నైతిక విలువలు కోల్పోయి దుఃఖ ఆశాంతులు పెరిగిపోవుచున్నాయి. ఈ తరుణములో పరమాత్మ తెలియజేస్తున్న సత్య గీతాజ్ఞానము-సహజరాజయోగ శిక్షణద్వారా నైతిక విలువలను పెంపొందించి అందరి జీవితాలలో సుఖశాంతులను నెలకొల్పాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారిస్ సభ్యులు యశోద,శాంతమ్మ,శిల్ప,చంద్ర శేఖర్, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### -ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్‌లో టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు సోమవారం నాడు రాజంపేట పట్టణం బత్యాల భవన్ లోని నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్‌రాయుడు ఆధ్వర్యంలో రాజంపేట నియోజకవర్గం అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలకు, బూత్ కన్వీనర్లకు "ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం" నిర్వహించారు. ఈసందర్భంగా బత్యాల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పార్టీలో నాయకులు, కార్యకర్తలు అందరూ తమ వంతు కృషి చేయాలని. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశానుసారం నిర్వహిస్తున్న కార్యక్రమాలను అందరూకలిసి తొందరగా పూర్తి చేయాలని సూచించారు. పట్టణ, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు ప్రతి ఒక్కరూ టెలిగ్రామ్ యాప్ లోని మై టిడిపి బోట్ లో లాగిన్ కావాలని తెలిపారు., అలాగే పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలు భవిష్యత్‌కు గ్యారెంటీ, టెలిగ్రామ్ బాట్‌లపైన ఓటర్ వెరిఫికేషన్ పైన, కుటుంబ సాధికారిక సారథులు, మన టీడీపీ ఇంకా తదితర అంశాలను వారి మొబైల్ ఫోన్లో టెలిగ్రామ్ యాప్ లాగిన్ లోకి వెళ్లి . వారికి కేటాయించిన ప్రాంతాల్లో వారు స్వయంగా ఇంటింటికి వెళ్లి వివరాలను అప్లోడ్ చేయాలని సూచించారు. మన టిడిపి యాప్ కూడా ప్రతి ఒక్కరు మీ మొబైల్ ఫోన్లో ఇన్స్టాల్ చేసుకుని అందులో వస్తున్న పోస్టులను షేర్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఐటీడిపి అసెంబ్లీ అధ్యక్షుడు(ట్రైనర్) మోదుగుల హరిప్రసాద్ పాల్గొని సబందిత కార్యక్రమాలపై పైన తెలిపిన పదవుల్లో ప్రతి టీడీపీ నేతలకు అవగాహన కల్పిస్తూ, వివరిస్తూ,శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్,యూనిట్ ఇంచార్జీలు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశంతోనే బీసీల అభివృద్ధి : పుత్తా నరసింహారెడ్డి





**కమలాపురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పాలనలో బీసీలకు అన్ని విధాల న్యాయం జరిగిందని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి అన్నారు, స్థానిక అమరావతి కళ్యాణ మండపంలో కమలాపురం నియోజకవర్గ స్థాయి జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథిగా పాల్గొన్న పుత్తా నరసింహారెడ్డి జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం జయహో బిసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు సముచిత స్థానం కల్పించారు, కానీ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలను అన్ని విధాలుగా అణచివేసిన పరిస్థితి ఈరోజు ఏర్పడిందని తెలిపారు, రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు, బీసీల అభివృద్ధికి ఆనాడు ఎన్టీఆర్ పునాది వేస్తే, చంద్రబాబు నాయుడు అనుచరిస్తున్నాడని కొనియాడారు, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కులాల వారీగా సరి సమానంగా పనిముట్లను అందజేశారన్నారు, బీసీలను ఆదుకున్న ఘనత చంద్రబాబుదిన్నారు, అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన వైసిపి బీసీలను అణచివేశారని తెలిపారు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు, ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి కమలాపురం నియోజకవర్గం లో అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు, బీసీల అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమవుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కమలాపురం నియోజకవర్గం టిడిపి యువ నాయకులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డి, కడప పార్లమెంట్ బిసి కార్యదర్శి ఇరగనబోయిన హరికృష్ణ యాదవ్, జిల్లా బీసీ నాయకులు మేకల బాబు, కడప పార్లమెంట్ ముస్లిం మైనార్టీ టిడిపి అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా, కమలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి, కడప జిల్లా ముస్లిం టిడిపి నాయకులు రెడ్డి కరీం, ఐటిడిపి నబి రసూల్, వల్లూరు మండల బిసి టిడిపి నాయకులు ఓబులేష్ యాదవ్, గంగయ్య, మన్సూర్ అక్బర్ భాష, నారాయణ, ఉమాకాంత్, నియోజకవర్గంలోని బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేరుశనగలో తుప్పు తెగులు, కాండం కుళ్ళు తెగులు

**సిద్దవటం మేజర్ న్యూస్:** వేరు శనగ పంటలో తుప్పు తెగులు, కాండం కుళ్లు వైరస్ తెగులు ఉధృతిని గమనించడం జరిగిందని బద్వేల్ సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజ తెలిపారు. సిద్దవటం మండలం లోని మాచుపల్లి, టక్కోలి రైతు భరోసా కేంద్రాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రకాల రిజిస్టర్లను, ఈ-పంట నమోదు వివరాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ పంటకు సోకిన తుప్పు తెగులు నివారణ కోసం క్లోరోతలానిల్ మందును ఒక లీటరు నీటికి 2 గ్రాముల చొప్పున పిచికారీ చేయాలన్నారు. అలాగే కాండం కుళ్ళు వైరస్ తెగులు నివారణ కోసం ఫ్రిపోనిల్ 2 మిల్లీ లీటర్ల మందుకు ఒక లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలన్నారు. దీనివల్ల రసం పీల్చు పురుగు వ్యాప్తితో పాటు తెగులు ఉధృతి తగ్గుతుందన్నారు. ఈ- పంట నమోదు. ఈకేవైసీ ప్రక్రియకు ఈనెల 15వ తేదీ చివరి తేదీ అన్నారు. అలాగే పిఎం కిసాన్, ఈకేవైసీ కొరకు ఈనెల 21వ తేదీ లోపు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ శిరీష, రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులు వంశీ, శివపణీంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జనార్దన్, చిన్నక్క, భాగ్యలక్ష్మి, సుమలత, లక్ష్మిదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఇడమడక చెక్ పోస్ట్ వద్ద రూ 15 లక్షలు స్వాధీనం..!

### - ఎస్ఐ శ్రీనివాసులు

**దువ్వూరు, మేజర్ న్యూస్:** కర్నూలు - కడప జాతీయ రహదారిపై ఉన్న దువ్వూరు మండలం ఇడమడక చెక్ పోస్ట్ వద్ద సోమవారం సాయంత్రం పోలీసుల తనిఖీల్లో ఎలాంటి ఆధారాలు లేని రూ 15 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు పేర్కొన్నారు. దువ్వూరు మండలంలోని ఇడమడక బార్డర్ చెక్‌పోస్ట్ నందు వాహనాలను తనిఖీ చేస్తూ ఉండగా బెంగుళూరు కు చెందిన జెవస్ జయ ప్రకాష్ అను వ్యక్తి తన యొక్క కెఎ01 ,ఎంక్యు4009 నెంబర్ గల కారులో వనపర్తి నుండి కుప్పంకు వెళుతూ వుండగా సదరు కారును ఇడమడక చెక్‌పోస్ట్ నందు ఆపి తనిఖి చేయడంతో కారు డిక్కీలోని బ్యాగులో మొత్తం 15,00,000 లక్షల రూపాయలు ఉన్నాయని గుర్తించినట్లు ఆయన వివరించారు. ఆ డబ్బుకు సంబందించిన సరైన ఆధారాలు చూపించమని అడుగగా అందుకు అతను సరైన సమాచారం, పత్రాలు చూపించలేదన్నారు. కావున ఈ విదంగా సరైన పత్రాలు, రుజువులు లేకుండా ఇంత మొత్తంలో డబ్బులు తీసుకొని వెళ్ళకూడదు అని వారికి తెలిపి తదుపరి చర్య నిమిత్తం వారి బ్యాగులో ఉన్న మొత్తం 15,00,000 రూపాయలను, పోలీస్ ప్రొసీడింగ్స్ ద్వారా స్వాధీనం చేసుకొని తదుపరి చర్య నిమిత్తం తిరుపతి ఇన్ కంటాక్స్ డిపార్ట్మెంట్‌కు అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అక్రమంగా తరలిస్తున్న డబ్బులు పట్టుకొనుటకు కృషిచేసిన మైదుకూరు రూరల్ ఇన్స్పెక్టర్, దువ్వూరు సబ్-ఇన్స్పెక్టర్ , సిబ్బందిని ప్రశంసించారు.



## మామిళ్ళపల్లి, కరణంవారిపల్లి గ్రామాల్లో టిడిపి ఇంటింటి ప్రచారం



**కలసపాడు మేజర్‌న్యూస్** : కలసపాడు మండలంలోని మామిళ్ళపల్లి కర్ణం వారి పల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బజారు సేన హొసన్న బొజ్జ రోషన్న ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే టిడిపి నాయకురాలు విజయమ్మ, రితీష్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో వారి అండదండలతో ఎస్సి రిజర్వుడు సీటును నాకు ఇచ్చినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే రానున్న అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో బద్వేల్ నియోజకవర్గ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న నాకు అందరి ఆశీర్వాదాలు ఉండి ప్రతి ప్రతి వ్యక్తి సైకిల్ గుర్తుపై ఓటు వేసి విజయాన్ని చేకూర్చి పెడతారని వారు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండాను అందరము కలిసి సమన్వయంతో రెపరెపలాడించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో మండల క్లస్టర్ ఇంచార్జ్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంతు,కలసపాడుమండలతెలుగు దేశం అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఉప మండల అధ్యక్షుడు సంధి రెడ్డిపట్టాభిరెడ్డి, కర్ణం వారి పల్లె టిడిపి నాయకులు, యువ నాయకులు దుగ్గిరెడ్డి,నాగేశ్వరరావు,జక్కాసుధాకర్,భద్ర య్య,ప్రభాకర్, మల్లికార్జున,రామాంజనేయరెడ్డి,నారాయణరెడ్డి, అంబారంసోమిరెడ్డి,టిడిపిఎస్సీసెల్ఇంచార్జ్సత్యం. పాల్గొన్నారు..



## బీసీలకు రాజ్యాధికారం కావాలి

చెన్నా సరళాదేవి దేవి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్** : బీసాలకు రాజ్యధికారం కావాలని చెన్నా సరళాదేవి పేర్కొన్నారు. సోమ వారం స్థానిక గాంధీ రోడ్డులో పద్మశాలీయ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో చెన్నా సరళాదేవి మాట్లాడుతూ బీసీలలోని అన్ని కులాలు అన్ని సంఘాలు ముక్త కంఠంతో బీసీలకు సీట్లు కేటాయించాలని కోరడం జరుగుతున్నదని అన్నారు. బీసీలకు రాజకీయ పార్టీలు కేవలంఓటుబ్యాంక్గానే చూస్తున్నారని అన్నారు. బీసీలంతా ఏకమై ప్రొద్దుటూరులో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే బీసీల ఆస్థులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొర్రా రామాంజ నేయులు మాట్లాడుతూ బీసీలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం, చట్టసభలలో సీట్లు కేటాయించాలన్నారు. బీసీలలో సమర్థులు ఉన్నారని అన్నారు. బీసీలు అన్ని రంగాలలో రాణిస్తుంటేరాజకీయరంగంలోకూడరాణిస్తారని అన్నారు. ఈనెల 18వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో బీసీల ఆత్మీయసభ నిర్వహిస్తున్నామని ఈ సభలో జిల్లాలోని నలుమూలల నుండి బీసీ నాయకులు, బీసీలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో బీసీ నాయకులుగొర్రెశ్రీనివాసులు,బొర్రా రామాంజ నేయులు, సంధుశివనారాయణ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సానుభూతి పరులు వైకాపాలోకి చేరిక

వైసిపి కండువా వేసి ఆహ్వానించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్** : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని యర్రగుడి పల్లి లో టీడీపీ సానుభూతి పరులు వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. సోమవారం గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమాల లో భాగంగా యర్రగుడి పల్లెకు చెందిన టిడిపి సానుభూతిపరులైనటువంటి కొంతమంది స్వయంగా వారే వచ్చి వైకాపాలోకి పార్టీలోకి చేరేకి మేము సిద్ధంగా ఉన్నామని వైయస్ మనోహర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లగా వెంటనే వారిని వైకాపా కండువా కప్పి ఆహ్వానిస్తూ,మీకుఎప్పుడు ఏ అవసరం వచ్చినా మీ వెంట ఉంటామని వైయస్ మనోహర్ రెడ్డి వారికి భరోసా కల్పించారు .ఈ సందర్భంగా వైకాపా పార్టీలోకి చేరిన సభ్యులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి, ప్రజలకు అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు లబ్ధిదా రులకు ఎంతో దోహదపడు తున్నాయని. రానున్న సార్వత్రిక ఎన్నికలలోతమవంతువైకాపాపార్టీకి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్ర మంలో, కౌన్సిలర్ జె సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, పురు షోత్తం డేనియల్ ,కో ఆప్షన్ చంద్రమౌళి, సూరి వైకాపా నాయకులు, కోళ్లభాస్కర్,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ పులివెందుల నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్** : శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆత్మర్పణ సోమవారం కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరగడం జరిగింది వాసవి క్లబ్ అధ్యక్షునిగా శ్రీ సగల మహేంద్ర బాబు సెక్రటరీగా రొట్టెల వినోద్ కుమార్, ట్రెజరర్‌గా మెంట హరికృష్ణ కార్యవర్గము ప్రమాణస్వీకారం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వాసవి క్లబ్ గవర్నర్ వెంకటేశ్వరరావు ,కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవి కుమార్, జనార్ధన్ రాధాకృష్ణ ,మిట్ట కరుణాకర్ , రాష్ట్ర ఆర్యవైశ్య ట్రెజరర్ మాజీ, వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు, వనిత వాసవి క్లబ్ సభ్యులు, పులివెందుల ఆర్య వైశ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమం అనంతరం శ్రీ వాసవి మాత కుంకుమార్చన ప్రాకారోత్సవంలో పాల్గొనడం జరిగింది



## ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే గడపగడప

రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు – మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్‌న్యూస్** :



ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకే మన ప్రభుత్వం గడపగడప కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందని, రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైకాపా ప్రభుత్వం ముందు ఉండడం జరుగుతుందని గడపగడపకుమన ప్రభుత్వం కార్యక్రమాలలో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్‌రెడ్డిపేర్కొన్నారు.సోమవారం పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని స్థానిక వెంకటా పురం సచివాలయ పరిధిలోని యర్రగుడి పల్లి తదితర ప్రాంతాల్లో 'గడప గడప కు మన ప్రభుత్వం' కార్యక్రమం మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి , చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, వైస్ ఛైర్మెన్ హాఫీజుల్లా 15వ వార్డు కౌన్సిలర్ పురుషోత్తం డేనియల్ మరియు కో ఆప్షన్ చంద్రమౌళి, మరియు వైకాపా నాయకుల ఆధ్వర్యం లో కొనసాగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి వార్డు ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడుతూ ముందుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకుంటూ,ఎవరికైనా పథకా లు అందక పోతే తమ దృష్టికి తీసుకువస్తే పథకాలు అందే విధంగా చర్యలు చేపడతా మని, రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి తారతమ్యం లేకుండా సంక్షేమ పథకాలు అందించడంలో జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు రాబోవు సార్వత్ర ఎన్నికలలో ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రిని చేసుకోవాల్సినటువంటిఅవసరం ఎంతైనా ఉందని వార్డు ప్రజలను అభ్యర్థించారు. కార్యక్రమంలో ,మున్సిపల్ కమీషనర్ జి. రమ ణారెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, జే సి ఎస్ ఇంచార్జ్ పార్నపల్లికిషోర్, చంద్రమౌళి,శ్రీరాములు మున్సి పల్ అధికారులు, వార్డుసచివాలయఉద్యోగులు, విద్యుత్ అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనటం జరిగినది.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం

**బద్వేల్ మేజర్‌న్యూస్** : బద్వేల్ మండలంలోని బయనపల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బాబు వస్తే జాబ్ గ్యారంటీ సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం బస్సు ప్రయాణం ప్రతి మహిళకు ఉచితం ప్రయాణం చదువుతున్న ప్రతి బిడ్డకి సంవత్సరానికి 15000 రైతుకు సంవత్సరానికి 20,000 వంతున టిడిపి ప్రభుత్వం సహాయం చేస్తుందని చదువుకున్న యువతకు ఉద్యోగం కల్పిస్తామని ఇంటింటికి చంద్రన్న పథకాలు వివరిస్తూ బాబు వస్తే భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని చంద్ర బాబును ముఖ్య మంత్రిని చేయాలని అలాగే బద్వేల్ నియోజకవర్గం లో టిడిపి అభ్యర్థిబొజ్జ రోషన్నకి ఓటు వేయాలనిఇంటింటికి ప్రచారం చేస్తున్న టిడిపి అభ్యర్థి బొజ్జ రోషన్న సతీమణిఅరుణమ్మపోరుమామిళ్లమాజీసర్పంచ్‌హబీబున్నిసాబద్వేల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి మండల అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి రమణారెడ్డి సుబ్బారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మస్తానయ్య భాస్కర్ రెడ్డివెంకటసుబ్బారెడ్డిబాబు తదితరులు పాల్గొని ప్రచారం చేయడం జరిగింది.



## రోడ్ల భద్రత నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్** : రోడ్ల భద్రత నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహనకలిగిఉండాలనిమోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లోభాగంగాపులివెందులమోటార్‌వెహికల్ఇన్స్పెక్టర్ కార్యాలయం లో డ్రైవర్లకు ఆటో డ్రైవర్లకు భద్రత నియమాలైనటువంటి లైసెన్సు ట్రాఫిక్ రూల్స్ మోటార్ వెహికల్ నిబద్ధతలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ నిబంధనలుపాటించడంవలనప్రమాదాలకుదూరంగాఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోగస్ ఓట్లపై విచారణ జరపండి

– వైఎస్సార్సీపీ నాయకులు

**పులివెందుల మేజర్ న్యూస్** : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నమోదైన బోగస్ ఓట్లను విచారించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ ఆఫీస్ పరిపాలనాధికారి కి పులివెందుల మున్సిపల్ వైసీపీ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది , చిరునామాతో సంబంధం లేని కొత్త వ్యక్తులను ఓటర్లుగా నమోదు చేశారని వాటిని నమోదు చేయించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరడంజరిగింది. కార్యక్రమంలో చైర్మన్ వరప్రసాద్ రాష్ట్ర డైరెక్టర్ గంగాధర్ రెడ్డి,వైస్‌చైర్మన్‌హాఫీజుల్ల,జేసి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్,చంద్రమౌళి, నాయకులు సంపత్,నాగరాజు,సుభాష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థులను అభినందించిన సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి

-నేషనల్ క్రికెట్‌కు చరణ్ తేజ్, గురు దీప్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** కర్నూల్ లో నిర్వహించిన సూపర్ సెవెన్ క్రికెట్ ఛాంపియన్షిప్ 2024 కు పోరుమామిళ్ళ సెయింట్ ఆంటోనీస్ హై స్కూల్ తరపున స్టేట్ క్రికెట్ అసోసియేషన్ కు ఆడిన ఇద్దరూ విద్యార్థులు చరణ్ తేజ్ మరియు గురుదీప్ నేషనల్ క్రికెట్ అసోసియేషన్ కి సెలెక్ట్ అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రంగసముద్రం సర్పంచ్, మదర్ తెరిసా ఫౌండేషన్ అధినేత చిత్త రవి ప్రకాష్ విద్యార్థులను అభినందించి సర్టిఫికేట్ అందించడం జరిగింది. స్కూల్ ప్రిన్సిపల్ శ్రీమతి చిత్త సునందా రెడ్డి అభినందనలు తెలుపుతూ అతి తక్కువ కోచింగ్‌తోనే తమ విద్యార్థులు నేషనల్‌కి సెలెక్ట్ అవ్వడం తనకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యార్థులుఆటల్లోమరింత ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. అలాగే క్రికెట్ కోచ్ అయిన స్కూల్ పిఈటి నీ ప్రశంసిస్తూ సత్కరించడంజరిగింది. కార్యక్రమంలోజడ్పిటిసిముత్యాలప్రసాద్ పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పంటలకు పెరుగుతున్న ఆదరణ



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో మండల సమాఖ్య ఆఫీస్ నందు ఇన్ స్ట్యూశన్ బిల్డింగ్ ప్రాజెక్ట్ రిసోర్స్ పర్సన్ బి. ఉషారాణి ఆధ్వర్యంలోప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్ ని అగ్రికల్చర్, యం ఈ ఓ, యం ఆర్ ఓ, యన్ ఆర్ ఈ జి యస్ మండల సమాఖ్య, హెల్త్ డిపార్ట్ మెంట్ స్థానిక డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ స్టాల్ ని సందర్శించి సోమ వారం, శుక్రవారంరెండురోజులుప్రకృతివ్యవసాయఉత్పత్తుల స్టాల్‌నీ ఏర్పాటు చేయించాలని సూచించి,మొదటి వారం 1000 పెట్టుబడితో ప్రారంభించిన స్టాల్ 6వ వారానికి 8000 రూపాయల పెట్టుబడి వరకు పెరిగి,20 నుండి 70 మంది కొనుగోలుదారులుపెరగడంతోఏటియంఎగ్రేడ్‌మోడల్స్‌లోపండిస్తున్న ఉత్పత్తులనుపెద్దస్థాయిలోమార్కెటింగ్ చేయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వైస్ చైర్మన్ బంగారు రెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఈనాడు విలేఖరి శ్రీను సోదరుడు వీడియో గ్రాఫర్ సాయి మృతదేహానికి సోమవారం ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైస్ చైర్మన్ బంగారు రెడ్డి నివాళులర్పించారు. ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు.

## రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా ఎన్నికైన బద్వేలి రామకృష్ణ రెడ్డి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు పట్టణంలోని వాసవీ స్కూల్ కరస్పాండెంట్ బద్వేలి రామకృష్ణ రెడ్డిని తిరుపతి పట్టణంలో జరిగినటువంటి ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నిర్వహించినటువంటి రాష్ట్ర సర్వసభ్య సమావేశం నందు రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగినది.

# తల్లిదండ్రులు, గురువులు కనిపించే దైవాలు

ప్రముఖ మోటివేసినల్ స్పీకర్ పోకల సుబ్బారెడ్డి




మాట్లాడుతున్న పోకల సుబ్బారెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** విద్యార్థులకు లేదా పిల్లలకు కనిపించే ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులు గురువులేనని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ పోకల సుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక అలంకార్ ఫంక్షన్ హాల్ నందు పదవ తరగతి చదువుతున్న ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహిం చారు. ఈ సందర్భంగా పోకల సుబ్బారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి ఉన్నత విద్యకు పునాది లాంటిదన్నారు. నైతిక విలువలను పెంపొందించు కోవాలన్నారు. గుడిలో, మసీదులో, చర్చిలో ఉన్న భగవంతుని కంటే మన ఇంట్లో ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలోని గురువులు ప్రత్యక్ష దైవాలన్నారు. నిత్యం మన ముందు కనపడే తల్లిదండ్రులు గురువుల వద్ద ఆశీర్వాదం పొందాలన్నారు. విద్యపై ధ్యాస ఉంచే సమయంలో చెడు సావాసం, సెల్ ఫోను, టీవీ, పక్క చూపులు పక్కన పెట్టి ఏకాగ్రతగా అర్థం చేసుకుంటూ చదివితే మంచి ఫలితాలను సాధించి ఉన్నత స్థానాలు చేరేందుకు అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్ అంతా మీ చేతుల్లోనే ఉందని దానిని ఉన్నతంగా తీర్చిదిద్దుకొనే వెసులుబాటు కూడా మీ వద్దనే ఉందని సూచించారు. కొన్ని ఉదాహరణలు పిల్లల హృదయాలకు హత్తుకునేలా ప్రస్తావించారు. తల్లిదండ్రులు లేని పిల్లలు, అంగవైకల్యంగల విద్యార్థులు ఎలా ఉన్నత స్థాయికి చేరారో వివరించారు. పాఠాలను ఇష్టపడి చదవాలి అప్పుడే మెదడుకు ఎక్కుతుందన్నారు. అనంతరం బాలాజీ హై స్కూల్ డైరెక్టర్ రవీంద్రారెడ్డి, పద్మావతి హై స్కూల్ కరస్పాండెంట్ చంద్ర ఓబుల్ రెడ్డి, రాఘవేంద్ర హై స్కూల్ కరస్పాండెంట్ రామిరెడ్డి, గౌతమ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ రెడ్డి, మైలవరం చైతన్య స్కూల్ చెన్నప్ప, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రేడియన్స్ దస్తగిరి, చల్లపల్లి (సరస్వతి విద్యా మందిరం) రమేష్ రెడ్డి, విశ్వ జ్యోతి పరిమళ, జాన్స్ హై స్కూల్ రవి శేఖర్, టి.కే. ఆర్ జీవం జ్యోతి ప్రధానోపాధ్యాయులు గురుశేఖర్ విద్యార్థులు ఆ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు

# ఘనంగా శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం

మహా కుంభాభిషేక నివేదన – ప్రత్యేక పూజలు నిర్వహించిన బలిజ సంఘ ప్రెసిడెంట్ గూడూర్ ప్రసాద్



స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న గూడూరు ప్రసాద్

**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం రోడ్డు నందుగల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం,మహా కుంభ నివేదన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ గూడూరు గురు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మఠం బసవరాజు స్వామి,మఠం రుద్రా స్వామి లు శ్రీ వీరభద్ర స్వామికి పంచామృత సుగంధ ద్రవ్య సహిత మహా రుద్రాభిషేకం, విశేష అలంకరణతో ప్రత్యేక పూజలు చేసి అనంతరం శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని శాస్త్రోత్సాహంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి వేశాదరణ, కాంతార వేషధారణ, ముత్తైదువులు కలశముల చేత పట్టి స్వామివారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. నేడు స్వామి వారికి మహా కుంభ నివేదన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గూడూరు ప్రసాద్ తెలిపారు .కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని ఆయన కోరారు.



కళ్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

# జగన్ రెడ్డి అరాచకాలపై పూరించిన నాదమే శంఖారావం

కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** జగన్ రెడ్డి అరాచకాలపై పూరించిన నాదమే శంఖారావంకడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి .మునిశేఖర్ రెడ్డి చాపాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ , జగన్మోహన్ రెడ్డికి వైసిపి నాయకులు చేసే అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి 40 రోజులలో 120 నియోజకవర్గాలలో రాష్ట్రమంతా పర్యటించి నిరుద్యోగంతో యువత ఇబ్బందులు ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ప్రజలకు భరోసా కల్పించేందుకు శంఖారావం అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టినారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుంటూ రానున్న ఎన్నికల్లోతెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు చేసే హామీలలో , ఆడబిడ్డ నీవి పథకం కింద 18 ఏళ్లు నిండిన 60 సంవత్సరాల వరకు ప్రతి ఒక్కరికి నెలకు 1500, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే ప్రతి ఒక్కరికి సంవత్సరానికి 15వేల రూపాయలు., దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. మహిళలందరికీ జిల్లాలో ఎక్కడ తిరిగినా ఉచిత బస్సు ప్రయాణం, యువగళం నివి కింద నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు, అని ఈ పథకాలు వివరిస్తూ ఈ కార్యక్రమం ద్వారా నారా లోకేష్ రాష్ట్రమంతా పర్యటించి కార్యకర్తలకు మరింత దగ్గర అయ్యేలా చేస్తున్నారు. కార్యకర్తలు ఈ 75 రోజులు కష్టపడి పార్టీని అధికారంలోకి వచ్చుటకు కృషిచేయవలసినదిగా కోరుచున్నాము అని తెలుపడం జరిగింది.

# బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డ్ అందుకున్న సయ్యద్ మెహతాజ్ బేగం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** ఆదివారం స్థానిక రైల్వేకోడూరు మండలంలోని బత్యాల భవన్ నందు వరల్డ్ వుమెన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డ్స్ సెరిమొనిలో పాల్గొన్న సయ్యద్ మెహతాజ్ బేగంకి బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు ని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యు హెచ్ ఆర్ సి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ మస్తాన్ మాట్లాడుతూ ముస్లిం సమాజంలో కట్టుబాట్లు ఎక్కువగా ఉంటాయని ముస్లిం మహిళలు బయటికి రావడం చాలా కష్టమని అటువంటి ముస్లిం సమాజం నుంచి అసమానతలను బద్దలు కొట్టి ఒక సామాజిక కార్యకర్తగా, రాజకీయ నాయకురాలిగా సమాజంలో రాణిస్తూ తనకంటూ ఒక గుర్తింపుని సాధించి సమాజంలోని ప్రజలకు తన సేవలను అందిస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతూ మైనారిటీల హక్కుల కోసం తన గళం వినిపిస్తున్న సయ్యద్ మెహతాజ్ బేగం లాంటివాళ్ళు చాలా అరుదుగా ఉంటారని అలాంటి వారిని గుర్తించడం తమ బాధ్యత అని ఆయన తెలియజేశారు. ముస్లింలలో సామాజిక కార్యకర్తగాఒక రాజకీయ నాయకురాలిగా అనేక బాధ్యతలు నిర్వహించడం ఎవరికి భయ పడకుండా ధైర్యంగా ముందుకు సాగడం మైనారిటీల హక్కుల కోసం అటుసోషల్‌మీడియా ద్వారా కానీ ఇటు ప్రజాక్షేత్రంలో కానీ ఒక గొప్ప పోరాట యోధు రాలిగా గుర్తింపు సంపాదించుకున్నారన్నారు. ఈ సందర్భంగాసయ్యద్‌మెహతాజ్‌బేగం మాట్లాడుతూతనను గుర్తించినందుకు షేక్ మస్తాన్ కి ధన్య వాదాలు తెలియజేస్తూ ఈ సత్కారం తన బాధ్యతనుమరింతపెంచిందని ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వాళ్ల సమస్యల మీద మరింత పోరాటం చేస్తానని ముస్లిం మైనారిటీల గళాన్ని వినిపిస్తానని ఆమె తెలియజేశారు.



# మీ కాలనీ అభివృద్ధి చేస్తా...ఒక్కసారి సహాయం చేయండి



## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పుట్టా

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మీ కాలనీ అభివృద్ధి చేస్తా .. ఒక్కసారి సహాయం చేయండి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో – పుట్టా మైదుకూరు నియోజకవర్గంలోని ఖాజీపేట మండలం ఖాజీపేట పంచాయతీ నందిపాడు కాలనీలలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసినటువంటి మినీ మేనిఫెస్టో లోని 6 గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి ఆరు పథకాల గురించి వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మీ కాలనీ అభివృద్ధి పథంలో నడిపిస్తానని మీ కాలనీలో బడి, గుడి, త్రాగునీటి సమస్య లేకుండా చేస్తానని గడప గడపకు తిరుగుతూ హామీ ఇవ్వడం జరిగినది. ఈ గ్రామంలోని ప్రజలు నా దృష్టికి స్మశాన వాటిక లేదని తేవడం జరిగింది తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వెంటనే మీ ఊరికి స్మశానం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా మపార్టీ అధికారంలోకి రాగానే తెలుగుదేశం పార్టీ చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ మహాశక్తి పథకం కింద స్త్రీలకి ఉచిత బస్సు ప్రయాణం ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిది కింద 18 సంవత్సరాల నిండినవా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల ఇవ్వడం జరుగుతుందని వివరించడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఆర్థిక సహాయం, ప్రతి గ్రామానికి సురక్షితమైన త్రాగునీరు ఇంటింటికి కొలాయి పథకం కింద అందిస్తామని తెలియజేయడమైనది.రాబోయే సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది.కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మల్హోత్రా. ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, క్లస్టర్ ఇంచార్జు సుబ్బయ్య వీరయ్య, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ బి ఎన్ శ్రీనివాసులు , ఖదీర్ ,వెంకటయ్య, కేకే బ్రదర్స్, నాగ శివరెడ్డి, ప్రతాప్, చిన్న,చిన్న , పుల్లయ్య నాయుడు, పిచ్చినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# గ్రామాలలో మౌలిక సదుపాయాలపై తక్షణం స్పందించాలి



సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీవో కృష్ణమూర్తి

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం సచివాలయాల పరిధిలోని పంచాయతీల కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సోమవారం ఎంపీడీవో కృష్ణమూర్తి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు, గ్రామీణ వైద్యం, మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు సక్రమంగాప్రజలకుఅందుతున్నాయాలేదాఆరాతీసిఅర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఈ నెల 16న జరిగే సర్వసభ్య సమావేశానికి గ్రామీణ ప్రాంతాల సమస్యలపై అవగాహనకలిగిఉండి పరిష్కార మార్గాలు అన్వేషించాలన్నారు. ఈ సమస్యలో ఏవో ఆనంద్ కుమార్, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్** : నియోజకవర్గ 40 వ వార్డ్ బుర్ర సాధు మఠంటిడిపిఇంచార్జిజి.వి.ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆదేశానుసారం బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచిన ప్రవీణ్ రెడ్డి భార్య మౌనిక అక్క హరిత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో 40వార్డ్ పళ్ళ లక్ష్మీదేవి40వార్డ్ సాయిరాంఛత్తిరి గడ్డ బాషా (బుర్రసదు మఠం ),41 వార్డ్ శూలం శివప్రసాద్,38 వార్డ్ ఇట్టే సునీల్ కుమార్,35వార్డ్ వార్డ్ సుబ్బు38వార్డ్ ఇట్టేయ్ చౌదమ్మపట్టణ మహిళాఅధ్యక్షురాలుభోగాల లక్ష్మీనారాయణమ్మలక్ష్మి దేవి భోగాల చంద్రశేఖర్ రెడ్డి14వార్డ్ ఇంచార్జి మస్తాన్ (గోలే )హొటల్ మధు5%వార్డ్ ముద్దిరెడ్డి రాము37వార్డ్ఇంచార్జి గంగాధర్‌పట్నం మాబాషాగగ్గుటూరి గౌస్ మొద్దీన్‌తాటి శ్రీనుమాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ,34వార్డ్ ఇంచార్జి గోదేనా రాఘవ టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కొరకు భూపేష్ రెడ్డిని గెలిపించండి



బెస్త వేముల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భూపేష్‌రెడ్డి తల్లి,భార్య

## భూపేష్ రెడ్డి తల్లి సరస్వతి

**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు నియోజవర్గం అభివృద్ధి చెందాలంటే రాబోయే ఎన్నికల్లో భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన తల్లి సరస్వతి అన్నారు సోమవారంమైలవరం మండలం బెస్త వేముల గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి తల్లి సరస్వతమ్మ, భార్య జ్యోతమ్మ,ఈ సందర్భంగా సరస్వతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు.మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచార న్నారు.ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు,ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్య మంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, కొండయ్య, ఉమాదేవి, వెంకటలక్ష్మమ్మ, ఆదిలక్ష్మి, సరస్వతి, రాణి, నాగయ్య, లక్ష్మయ్య, వెంకట సుబ్బయ్య, దేవేంద్ర, కృష్ణయ్య, మురళి, సంజీవ, సుబ్రహ్మణ్యం, సుబ్బరాయుడు, పాపోడు, నాగరాజు, ఊదప్ప, శంకర్, భాస్కర్, మనీష్, రాహుల్, గురువయ్య, పెద్దిరాజు, సుమన్, కేశవ, చిన్నన్న, శేఖర్, ధనియాలు, చెన్నకేశవ,వెంకటేష్, శివరాం రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రంగస్వామిరెడ్డి,ఉరివిరెడ్డి,హరీష్,సంజీవ రాయుడు, అబ్దుల్, భాస్కర్, నారాయణరెడ్డి, జగన్మోహన్ రెడ్డి,గంగయ్య,నరసింహ,రామ సుబ్బారెడ్డి, జగదీష్, రవీంద్ర, కృష్ణ కుమార్,మహమ్మద్, హస్సేన్, సుదర్శన్ రెడ్డి, చన్ రాయుడు, రామచంద్రుడు, రవి, సుందర్, పుల్లయ్య, రాజన్న, వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## – ఎంపిపి, మండల కన్వీనర్

**వేంపల్లె మేజర్‌న్యూస్:** విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండలాధ్యక్షురాలు ఎన్.లక్ష్మీ గాయిత్రీ, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉన్న బీసీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాభివృద్ధికీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. పేదబడుగు, బలహీనవర్గాల విద్యార్థుల కోసం ప్రభుత్వం మండలంలోమూడుసాంఘికసంక్షేమవసతి గృహాలను ఏర్పాటు చేసిందన్నారు. విధ్యార్థులకునాణ్యమైనవిద్యతోపాటుమంచిసుచికరమైనభోజనం అందిస్తున్నట్లుచెప్పారు.అలాగేవిధ్యార్థులకు అవసరమైన కాస్మోటిక్స్, మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సహాయ అధికారినాగేంద్రరాజు, వెల్ఫేర్ అధికారి బి.రాజాబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు సురక్షా నియమాలను పాటించాలి



## భద్రత వారోత్సవాలను ప్రారంభించిన యురేనియం సిబ్బంది

**వేముల మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ సురక్ష నియమాలను పాటించడం వలన ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా గమ్యస్థానాలను చేరుకోవచ్చునని భద్రత వారోత్సవాల ప్రారంభోత్సవంలో యూనియన్ సిబ్బంది పేర్కొన్నారు. వాటిలో భాగంగా సోమవారంవేముల మండలంతుమ్మలపల్లి యురేనియం మైన్స్ లో ప్రథమ భద్రతా వారోత్సవాలుతుమ్మలపల్లి యురేనియం మైన్స్ 2008 వ సంవత్సరములో ప్రారంభించడము జరిగింది. 16 సంవత్సరాల తర్వాత మొట్టమొదటి సారిగా భద్రతా వారోత్సవాలు ఫిబ్రవరి నెల 12.02.2024 నుండి 18.02.2024 వరకు జరగనున్నాయి. వాటిలో భాగంగా ఈ కార్యక్రమ ప్రారంభోత్సవ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన తుమ్మలపల్లి మైన్స్ జనరల్ మేనేజర్ ఈ ఎస్–ఏ పి ఎమ్ఎస్‌రావు ,ఎస్ఎంఎస్ఎల్ వైస్ ప్రెసిడెంట్ కెఆర్ రావులు జ్యోతి ప్రజ్వళనము ద్వారా భద్రతా వారోత్సవాలను ప్రారంభిం చడము జరిగింది. ఈ సందర్భంగాసభను ఉద్దేశించి ఏజెంట్ కిషోర్ భగత్ , మైన్స్ మేనేజర్ శ్రీ శేఖరం బాబు , సేఫ్టీ ఆఫీసర్ చంద్రశేఖర్ గని భద్రత గురించి ప్రసంగించారు. ఈ భద్రతా వారోత్సవాలను ఉద్దేశించి ఎం ఎస్ రావు మాట్లాడుతూ జాతీయ భద్రతా అవార్డు రెండు సార్లు తుమ్మలపల్లి మైన్స్ సాధించినందుకు అభినందించారు. మైన్స్‌లో పని చేసే ప్రతిఒక్కరుసురక్షానియమాలను తు.చ తప్పకుండా పాటించవలసిందిగా సూచించారు. భద్రతను ఏ విధముగా పాటించాలి అనేది గనుల భద్రతా వారోత్సవాల సందర్భముగా మోడల్స్‌ను తయారు చేసి సులువుగా అర్థము చేసుకొనుటకు వివిధ శాఖలవారుమోడల్స్‌నుప్రదర్శించారు. ఈ కార్యక్రమములోఎస్ఎంఎస్ఎల్‌సివిఓఖలీల్ , యూసిఐఎల్ ఆఫీసర్స్‌ఛటర్జీ , శ్రీకాంత్, మోహన్ రెడ్డి అసిస్టెంట్ మేనేజర్స్ నవీన్ కుమార్ రెడ్డి , వాసు దేవా రెడ్డి ఎస్ఎంఎస్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.



# కోర్టు కేసులో ఉన్న భూమిలో మున్సిపల్ కార్యాలయ నిర్మాణానికి అనుమతులొద్దు

– దళిత మహిళకు అన్యాయం చేయడం తగదు – మాల మహానాడు నాయకులు డాక్టర్ యమలా సుదర్శనం



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** కోర్టులో కేసులు ఉన్న భూమిలో నూతన మునిసిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి కౌన్సిల్ ఆమోదం తెలపడంపై స్పందనలో పిర్యాదు చేశారు.సోమవారం మునిసిపల్ కార్యాలయం నందు జరిగిన స్పందన కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం మునిసిపల్ ఏ.ఈ శిరీషాకు పిర్యాదు చేశారు.ఈ.సందర్బంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లి మండలం,కొండామర్రి దళితవాడలో నివాసముండే రామాపురం వెంకటమ్మ భర్త పట్టాదారు పాసుబుక్ కలిగి వున్నారని, గత మాసంలో మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశంలో నూతన భవన నిర్మాణానికి సంబంధించిన ఎజెండాలో నూతన మున్సిపల్ ఆఫీస్ భవనం నిర్మించాలని కౌన్సిల్ ఆమోదించడం జరిగిందని, తక్షణమే ఆ ఆమోదాన్ని కౌన్సిల్లో తిరిగి రద్దు పరచాలని డిమాండ్ చేశారు.దళితుల భూ ములు జోలికి రాకూడదని,వివాద స్థలము నందు హైకోర్టులో,మదనపల్లి సివిల్ కోర్టులో కేసులు ఉన్న భూమిలో నూతన భవనానికి ఆమోదం తెలపడం చాలా విచారకరమన్నారు.అలాగే మున్సిపాలిటీకి సంబంధించిన భూములు ఉన్నా,నేషనల్ హై ప్రక్కనే డి.కెటి భూమి వున్నా వాటిని కాదని నిరుపేద మాల కులానికి చెందిన వెంకటమ్మ భూమిని స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నం చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంకటమ్మకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్సీ కమీషన్ చైర్మన్ కు విన్నవించడం జరిగిందని,ఈ భూమిల్ని ఇతర అవసరాలకు వాడరాదని సూచించడం జరిగిందన్నారు.ఇప్పటికైన రెవెన్యూ ,మున్సిపల్ అధికారులు,మున్సిపల్ కౌన్సిల్ తమ చర్యలను నిలిపివేయాలని కోరారు.లేనియెడల చట్టపరమైన చర్యలకు సంబంధిత అధికారులపై, కోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

# హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

– జిల్లా జాయింట్ కలెక్టరుకు ఏఐటీయూసీ నాయకుల వినతి



**రాయచోటి,మేజర్‌న్యూస్ :**
జిల్లా వ్యాప్తంగా బజార్లో,షాపుల్లో,అంగళ్లులో లోడింగ్ అన్ లోడింగ్ పనులు చేస్తున్న హమాలీ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.ఆ మేరకు హమాలీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం జిల్లా జాయింట్ కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని చాలా కాలంగా ఏఐటియుసి పోరాటం చేస్తుందని, అందులో భాగంగానే ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరుగు తుందని ప్రభుత్వాల నుండి హమాలీ కార్మికులకు ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఉండడం ద్వారా 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి 6వేలు రూపా యలు పింఛను అదే విధంగా ప్రమాద బీమా సౌకర్యం కుటుంబంలో చదువుకునే పిల్లలకు, వివాహం జరిగే పిల్లలకు గర్భవతులు అయిన వారికి ప్రభుత్వం నుండి సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహకారం అందుతుందని అలాంటి సంక్షేమ బోర్డును భవన నిర్మాణ కార్మికులకు ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు జరిగిన తర్వాత పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ను సాధించిన ఘనత ఏఐటియుసిదేనని అలాగే ఇప్పుడు కూడా హమాలీ కార్మికులకు సంక్షేమ సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా పెద్దఎత్తున పోరాటాలకు రూపకల్పన చేస్తుందని అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి అన్నిరాష్ట్రాల్లో కూడా ఇలాంటి సంక్షేమ చట్టం కావాలని పెద్దఎత్తున పోరాటాలకు ఏఐటియుసి పూనుకుంటుందనీ అందుకోసం హమాలీ కార్మికు లందరూ పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని ఆయనపిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి,జిల్లా సమితి సభ్యులు రఘునాథ్,హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగులప్ప, నారాయణ స్వామి,గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# నేటి జమా అతె ఇస్లామీ హింద్ బహిరంగ సభలో ప్రజలంతా భాగస్వాములు కావాలి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** నేడు జమా అతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు పట్టణం లో నిర్వహించనున్న బహిరంగ సభలో పట్టణ ప్రజలందరు భాగస్వాములు కావాలని జమా అత్ పట్టణ అధ్యక్షులు షఫివుల్లాహ్ తెలిపారు. సోమ వారం స్థానిక ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేఖ రుల సమావేశంలో వారు ఈసభకు సంబంధించిన ప్రచార పత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమా అతె ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈనెల 8 నుండి 18 వరకు నిర్వహిస్తున్న మత్తు పదార్థాలను నిర్మూలిద్దాం – ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే ఉద్యమంలో భాగంగా జమాఅతె ఇస్లామి హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో స్థానిక పెన్నానగర్ లోని భారత్ ఫంక్షన్ హాల్లో ఒక గొప్ప బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమా అతె ఇస్లామి హింద్ జాతీయ ఉపాధ్యక్షులు జనాబ్ మౌలానవలి యుల్లాహ్ సయ్యిది, ఫలాహి, జమాఅతె ఇస్లామి హింద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్‌మహమ్మద్‌రఫీఖ్ హాజరు కానున్నారని వివరించారు. కావున ప్రొద్దుటూరు పుర ప్రజలు కుల,మతాలకు అతీతంగా ఈ సభకు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. స్త్రీ లకు కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జమా అతె ఇస్లామీ హింద్ ప్రొద్దుటూరు మీడియా కార్యదర్శి షరీఫ్, సభ్యులు మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత భూములను అక్రమంగా డోజర్లతో చదునుచేసుకున్న వారిపై కఠినచర్యలుతీసుకోవాలి

వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లోని తెల్లపాడు గ్రామపంచాయతీలోని దూలం వారి పల్లె గ్రామానికి చెందిన భూమిలేని నిరుపేద లైన దళిత రైతులకు వ్యవసాయ కార్మిక సంఘం దళిత సంఘాలు ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వై.యస్.రాజశేఖర్ రెడ్డి, అప్పటి శాసనసభ్యులు గోవింద రెడ్డి నాయకత్వంలో జరిగిన భూపంపిణీ కార్యక్రమం లో బాగంగా దళితులకు కలసపాడు వన్ బి లో 100 మంది కి పైగా భూమి పట్టాలు మంజూరు చేసి హక్కు పత్రాలను ఇప్పించడం జరిగింది. అయితే భూస్వాములు అగ్రకులాలకు చెందిన వారు దళితులపై కన్నేసి వారి భూములను దౌర్జన్యంగా డోజర్లతో దొబ్బి చదును చేసుకున్నారు. ఈ విషయం, దళిత సంఘాలు ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సగిలి గురయ్య ,అధ్వర్యంలో . ఆయన మాట్లాడుతూ పేద దళితుల భూములను ఆక్రమించు కోవడం అన్యాయమని మా పేదల భూములే మీకు దొరికాయా అంటూ అవేదన వ్యక్తం చేశారు ఇటీవల అగ్రకులాల భూములను స్వాధీనం చేసుకోవాలనే దురుద్వేషంతో దళిత భూములను ఆక్రమించుకున్నారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులు భూమి దగ్గరకు పోయి భూమిని పరిశీలన చేసి ఆ భూమి ఆపాలి. ఆక్రమించిన బడ బాబుల మీద చర్యలు తీసుకోవాలి. భూమి ఆక్రమించుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ భూములు దళితులకు ఇప్పించాలని అన్నారు. లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో దూలం వారి పల్లె ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వైస్ చైర్మన్ బంగారు రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఈనాడు విలేఖరి శ్రీను సోదరుడు వీడియో గ్రాఫర్ సాయి మృతదేహానికి సోమవారం ప్రొద్దుటూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైస్ చైర్మన్ బంగారు రెడ్డి నివాళులర్పించారు. ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని నింపారు.

# గురుకులంలో విద్యార్థుల ప్రవేశానికి ఆహ్వానం..

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో చేరదలచిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ సి సుభాషిణి తెలిపారు. సోమవారం ప్రిన్సిపల్ మాట్లాడుతూ దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు ఆన్లైన్లో https://apgpcet.apcfss.in ఫిబ్రవరి 23వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సిఇసి ఇంగ్లీష్ మీడియం ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు మార్చి 3వ తేదీ ఉదయం ఐదవ తరగతి విద్యార్థులకు, మధ్యాహ్నం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అప్లికేషన్ ఇతర వివరాల కోసం 970455 0111 – 901040 3663 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ సి. సుభాషిణి తెలిపారు.

# నేడు డయల్ యువర్ డిఎం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ డిఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంఆర్టీసీ డిపో కార్యాలయము లో మంగళవారం యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ జమ్మలమడుగు పి వి ప్రవీణ్ తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు తమ సూచనలు సలహాలను ఈ కింది నెంబర్ను కు తెలియజేయాలని తెలిపారు 9959225778 నెంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.



డయల్ యువర్ ప్రోగ్రాం గురించి మాట్లాడుతున్న డిఎం

# మర్రిచెట్లలను ఆదునిక పద్దతిలో తిరిగి నాటించి చెట్లను రక్షించాలి

బిజెపి నాయకుడు బిపి ప్రతాప్ రెడ్డి



**మైదుకూరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ జిల్లా కలెక్టర్‌కి నమస్కారములు బిపి ప్రతాప్ రెడ్డి మైదుకూరు వ్రాయిచున్న మన విగా 167 బి జాతీయ రహదారి విస్తరణ కార్యక్రమం జాతీయ రహదారాలు మరియు ఆర్,బి శాఖ వారు చెప్పట్టాలని నిర్ణయం తీసుకున్నారు. అయితే వంద సంవత్సరాల వయస్సుకు పైబడిన మర్రిచెట్టు జాతికి చెందిన వృక్షాలు 4నుండి 5 చెట్లు ఉన్నవి కేవలం 20 కిలోమీటర్ల దూరంలో రిజర్వ్ ఫారెస్ట్ ఉన్నందు వలన మర్రిచెట్లలను దయచేసి ఆదునిక పద్దతి లో తిరిగి నాటించి చెట్లను రక్షించాలని కోరుతున్నాను. అభయారణ్యం లో ఇలాంటి చెట్లు ఉండడం వలన అడవి కీ ఒక కొత్త శోభను సంతరించుకునట్లు అవుతుంది కావున మర్రిచెట్లు సజీవంగా అడవిలోకి చేర్చే విధంగా అటవి శాఖను అదేశించ గలరని బిజెపి నాయకుడు బి పి ప్రతాప్ రెడ్డి తెలపడం జరిగింది.

# తాగునీటి సమస్యను తీర్చిన సర్పంచ్ యనమల సుధాకర్



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల లోని ఓ.ఎల్.ఎఫ్ ఎలిమెంటరీ , హై స్కూల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తాగునీటి సమస్య ఉందని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ యనమల సుధాకర్ దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ ను కోరగా ఆయన నిధుల నుండి మినరల్ వాటర్ ప్లాంట్ కు 5 లక్షల రూపాయలు మంజూరు చేశారు.. వెంటనే పనులు చేపట్టి విద్యార్థులకు త్రాగునీటి సమస్య లేకుండా పూర్తి చేసి సోమవారం ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉంటారని వారికి మంచి ఆరోగ్యాన్ని అందించడంలో భాగస్వాములమై వారికి త్రాగునీటి సమస్య ఉండడంతో మినరల్ ప్లాంటును మంజూరు చేపించామని ఆయన అన్నారు.. విద్యార్థుల అభివృద్ధి కోసం మా వంతు కృషి చేస్తామని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో మదర్ సుపీరియర్ మాణిక్యం, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సిస్టర్ జెల్సి, సర్పంచ్ సతీమణి జసింథ, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చిత్త రాణి, హెల్మెట్రీ స్కూల్ హెచ్ఎం డేల్సి ,ఫాదర్ విజయభాస్కర్, సిబ్బంది విద్యార్థులుపాల్గొన్నారు..

# టిడిపి అధిష్టానం నుంచి మండిపల్లికి టికెట్ ఖరారు అయిందంటూ ఫోన్ ద్వారా సమాచారం అంటూ....ఆనందోత్సాహంలో మండిపల్లి అభిమానులు

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే మండిపల్లి నాగిరెడ్డి కుమారుడు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఖరారు చేసినట్లు తెదేపా అధిష్ఠానం నుండి ఫోన్ ద్వారా సమాచారం వచ్చినట్లు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అనుచర వర్గానికి తెలియజేశారు.దీంతో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు రాయచోటి పట్టణంలో మండిపల్లి భవన్ భారీగా చేరుకొని బాణాసంచాలు పేలుస్తూ సంబరాలు జరుపుకొన్నారు.మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి 2014 లో జై సమైక్య ఆంధ్ర పార్టీ తరపున ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓటమి.పాలయ్యారు. ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో కొనసాగుతూ 2019 ఎన్నికలలో



ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గెలిపించేందుకు కృషి చేశారు.ఆ తర్వాత ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారికి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అంతర్గత విభేదాలు కారణంగా వైసిపి నుండి బయటకి రావడం జరిగింది.ఆ తర్వాత పరోక్షంగా టిడిపి లో ఆయన ప్రస్థానం ను ప్రారంభించారు.మదనపల్లె మిని మహానాడులో కార్యక్రమంలో తెదేపా అధినేత చంద్ర బాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరారు.అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటూ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటూ వచ్చారు.టికెట్ కోసం నలుగురు మధ్య తీవ్రంగా పోటీ ఉన్నప్పటికీ గత కొన్ని రోజులుగా కూడా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అసెంబ్లీఅభ్యర్థిఅనేజోరుగా ప్రచారం కూడా జరిగి ంది.అయితే సోమవారం రాత్రి టిడిపి పెద్దలు పార్టీ కార్యాలయం నుంచి మండిపల్లికి సమాచారం వచ్చిందని ఆయన అభిమానులు మండిపల్లి భవన్ వద్దకు చేరుకొని సంబరాలు జరుపుకొన్నారు.

# ప్రముఖ బిజెపి నేతలను కలిసిన యువ నాయకులు అమరనాథ్

– వెంకయ్య నాయుడు,కిషన్ రెడ్డి,రఘురామరాజులతో ప్రత్యేక భేటీ

**మదనపల్లె,మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా, మదనపల్లి నియోజకవర్గ యువనాయకులు కె.అమర్ నాథ్ సోమవారం ఢిల్లీలో ప్రముఖ బిజెపి నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు దేశం,బిజెపి,జనసేన పార్టీలు పొత్తు కుదుర్చు కుంటున్న నేపథ్యంలో ఢిల్లీలో వీరు ప్రత్యేకంగా సమావేశమయ్యారు.ఈ సమావేశానికి అమర్ నాథ్ హాజరయ్యారు.మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,కేంద్ర పర్యటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి,నరసాపురం ఎంపీ రఘురామరాజులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాజకీయలపైన చర్చించారు.రాబోయే ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు పొత్తు ఉంటుందన్న నేపథ్యంలో ఢిల్లీలో ఈ మేరకు ప్రముఖ బిజెపి నాయకులు సమావేశమయ్యారు.త్వరలో జరగబోయే ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఎంపీ,ఎమ్మెల్యే స్థానాల్లో టిడిపి,జనసేన,బిజెపి ఎక్కడ పోటీ చేస్తుంది,ఎన్ని సీట్లు ఇస్తారో,అభ్యర్థులు ఎవరో అన్న విషయాలపైన వీరు ప్రత్యేకంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఈసందర్భంగా అమర్‌నాథ్ మాట్లా దుతూ త్వరలో జరుగబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన,బిజెపి పొత్తు ఉంటుందని తెలిపారు.ఈ మూడు పార్టీలు ఉమ్మడి ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు.



# కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ చైర్మనుగా తొట్లి వెంకటరమణారెడ్డి

– ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అన్నమయ్య జిల్లా చైర్మనుగా మదనపల్లికి చెందిన ప్రముఖ న్యాయవాది తోట్లి వెంకటరమణారెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు సోమవారం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ డాక్టర్ శాస్త్రి జంధ్యాల నుండి వెంకట రమణా రెడ్డికి ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవలే కొత్తగా నియమితులైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.యస్ షర్మిల,లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ శాస్త్రి జంధ్యాల నుండి నియామక ఉత్తర్వులు అందుకు న్నారు.వెంకటరమణారెడ్డి మదనపల్లి, తంబళ్ళపల్లి,పుంగనూరు,పీలేరు నియోజకవర్గాలకి సంబంధించి ప్రముఖ న్యాయవాదిగా గుర్తింపు పొందారు.సమాజానికి ఉపయోగపడే పలు కేసులు,భూములు,నివాస గృహాలు,వివాహ,రాజకీయ నాయకుల సంబంధించినపలుకేసులను ఈయన అనుకూలంగా వాదిస్తూ తీర్పును సాధించగలిగేవారు. న్యాయవాద వృత్తిలో వెంకట రమణారెడ్డి ప్రతిభను గుర్తించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అన్నమయ్య జిల్లాకు సంబంధించి లీగల్ సెల్ కన్వీనరుగా నియమించారు.ఇతని నియామకం పట్లమదన పల్లెన్యాయవాదులసం ఘం,రాజకీయ నాయకులు, ప్రజలు, రైతులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

